Fri, 09 Feb-18; Eenadu - Hyderabad; Size : 33 sq.cm.; Circulation:48130;
Page : 12

# ఆర్‌క్యాప్ లాభంలో 50% వృద్ధి

**దిల్లీ:** డిసెంబరు 31తో ముగిసిన త్రైమాసికంలో రిలయన్స్ క్యాపిటల్ (ఆర్‌క్యాప్) నికర లాభం 50 శాతం వృద్ధి చెంది రూ.315 కోట్లకు చేరుకుంది. అంతక్రితం ఏడాది ఇదే సమయంలో కంపెనీ లాభం రూ.209 కోట్లుగా ఉంది. ఇక మొత్తం ఆదాయం 20 శాతం హెచ్చి రూ.3,964 కోట్ల నుంచి రూ.4,771 కోట్లకు చేరుకుందని కంపెనీ ఒక ప్రకటనలో పేర్కొంది. సమీక్షిస్తున్న త్రైమాసికంలో అన్ని వ్యాపార విభాగాల్లో లాభదాయకత బాగా మెరుగైందని కంపెనీ వివరించింది. డిసెంబరు 31, 2017 నాటికి కంపెనీ మొత్తం ఆస్తులు 18% పెరిగి రూ.92,109 కోట్లకు చేరాయి.